ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
సోమవారం 15 డిసెంబర్ 2025

## ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని కలిసిన కలెక్టర్, ఎస్‌పిలు

మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రిని స్వాగతిస్తున్న దృశ్యం

మదనపల్లెలోని అన్నమయ్య సర్కిల్‌లో ఆదివారం మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపాయ్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామిని జిల్లాకలెక్టర్ నిషాంత్‌కుమార్, ఎస్‌పి ధీరజ్ కనుబిల్లి, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణిలు మర్యాదపూర్వకంగా కలిశారు. హెలిప్యాడ్‌లో ముఖ్యమంత్రిని కలసి వీరు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. వీరితో పాటు వివిధశాఖల అధికారులు ముఖ్యమంత్రిని కలసి స్వాగతించడం జరిగింది. కూటమి పార్టీకి చెందిన టిడిపి, జనసేన, భారతీయ జనతాపార్టీకి చెందిన నాయకులు ముఖ్యమంత్రిని కలసి స్వాగతించారు. హెలిప్యాడ్, విగ్రహావిష్కరణ, బహిరంగసభ వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌పి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దాతలు సహకరిస్తే
# ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

రాజంపేటలో ముమ్మరంగా హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు



యంత్రాలతో జరుగుతున్న హిందూ స్మశాన వాటిక పనులు

రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త

రాజంపేట మండలపరిధిలోని కారంపల్లి పంచాయతీలో ప్రభుత్వం హిందువులకు కేటాయించిన స్మశాన వాటిక పనులు ముమ్మరంగ జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభించారు. పూర్తి కొండ ప్రాంతంలో స్మశానానికి కేటాయించడంతో చదువు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు సహాయంగా టిటిడి మాజీ చైర్మన్ దివంగత ఆకేపాటి చెంగల్రెడ్డి మనవడు, ఎంప్రెడా మైనింగ్ కంపెనీ మేనేజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకేపాటి విక్రమ్ రెడ్డి మొదట పది లక్షల నిధులు అందజేశారు. దీంతో గత ఆదివారం పనులు ప్రారంభించినట్లు శ్రీ కాశీ విశ్వనాథ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొంక సురేష్, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, కోశాధికారి నందకిషోర్ గౌడ్, సలహాదారుడు కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్ దగ్గరుండి పండ్లు పర్యవేక్షిస్తున్నారు. కాగా హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి వైసిపి నేత రాజ్యసభ సభ్యులు మేడ రఘునారెడ్డి తన నిధుల నుంచి 20 లక్షలు కేటాయించారు. ఈ విధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు కూడా పూర్తయ్యాయి. టెండర్ ఖరారు చేస్తే ఈ నిధులు కూడా స్మశానం అభివృద్ధికి అందుబాటులోకి వస్తాయి. ప్రహరి గోడ ,బోరు, ఒక గది నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక పనులుప్రారంభించేందుకు సహకరించిన విక్రమ్ రెడ్డికి కాశీ విశ్వనాథ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్ష,కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు. దాతృత్వం కలిగిన దాతలు ఎవరైనా ముందుకు వచ్చి హిందూ స్మశాన వాటిక పనులు పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. దాతలు సహకరిస్తే హిందూ స్మశాన వాటికను జిల్లాలోనే ఆదర్శ స్మశాన వాటికగా అభివృద్ధి చేసి మున్సిపాలిటిపరిధిలోని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

# మదనపల్లెలో ఘనంగా వాజ్‌పాయ్ విగ్రహావిష్కరణ

అటల్‌జీ జీవితం దేశభక్తి విలువలకు ప్రతిరూపం... ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి



బహిరంగసభలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ముఖ్యమంత్రి



బహిరంగ సభకు హాజరైన ప్రజలు

మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మదనపల్లెలోని అన్నమయ్య సర్కిల్‌లో భారతరత్న మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజహపాయ్ విగ్రహావిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది. విగ్రహావిష్కరణకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ముఖ్య అతిధిగా విచ్చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి మాట్లాడుతూ అటల్‌జీ జీవితం దేశభక్తి, మానవీయ విలువలు, సుశానానికి ప్రతిరూపమన్నారు. ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి కాని దేశం నిలబడాలి అనే అటల్‌జీ మాటలు యావత్తు భారతదేశానికి మార్గదర్శకం అన్నారు. ప్రధానమంత్రిగా వాజ్‌పాయ్ దేశాన్ని శక్తివంతమైన దిశలో నడిపారన్నారు. అనుపరీక్షలు, రహదారి, ప్రాజెక్టులు, గ్రామీణ రహదారులు, టెలికాం విప్లవం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. అటల్‌జీ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇండియా, ఓకల్‌ఫర్ లోకల్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా భారత దేశం స్వాలంభన దిశగా ముందుకు వెలుతుందన్నారు. ప్రపంచంలో భారతదేశం నాల్గవ ఆర్థికశక్తిగా రూపొందుతుందన్నారు. కోవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రపంచస్థాయికి మౌళిక సదుపాయాలు, నిర్మాణం మోడీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. అయోధ్యలో రామమందిర్ నిర్మాణం, కాశీకారిడార్, ఉజ్జేనిలో మహాకాల్‌లోక్ వంటి అధ్యాత్మిక అభివృద్ధి కార్యక్రమాలు దేశ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయన్నారు. ఆర్టికల్ 370రద్దు, త్రిపుల్ తలాకా రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలతో ఒక భారత్ శ్రేష్ట భారత్ భావనను బలోపేతం చేశాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకెలుతుందన్నారు. అనంతరం వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ అటల్‌బిహారి వాజ్‌పాయ్ అభివృద్ధి సంక్షేమం, జాతీయభద్రతకు పునాదులు వేసిన మహానేత అని కొనియాడారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకొని దేశాభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు టివిఎన్ మాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పాయి ప్రజాజీవితం, దేశభక్తి, ఆదర్శ రాజకీయ విలువలను స్మరించుకొన్నారు. దేశాభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, మండలి ఉపసభాపతి జకియాఖాన్, 20 సూత్రాల కమిటీ చైర్మెన్ లంక దినకర్‌లు మాట్లాడుతూ వాజ్‌పాయ్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11సంవత్సరాలుగా దేశాన్ని సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమన్వయం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. బిజెపి జిల్లా అద్యక్షులు సాయిలోకేష్, రైల్వేకోడూరు, ఎమ్మెల్యే అరవశ్రీధర్, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, రాయలసీమ జనసేనపార్టీ కోకన్వీనర్ రాందాస్ చౌదరి, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, విజయభారతి డాక్టర్ సేతు, బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, బర్నేపల్లి సంద్యారాణి రవికుమార్, నాయకులు టి.క్రిష్ణమనాయుడు (టికెఎన్) ఓసూరి కిరణ్‌కుమార్, బండి ఆనంద్, గోల్డన్‌వ్యాలీ రమణారెడ్డి, నారధరెడ్డి, పిల్లస్వామినాయక్, గోపాల్‌రెడ్డి, భగవాన్, ఆకుల క్రిష్ణమూర్తి, డాక్టర్ అజంతుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడుదాం

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు



టిడిపి మండల సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త

రాజంపేటనుజిల్లా కేంద్రముగా చేసేందుకు కలిసికట్టుగా పోరాడి సాధించుకుంటామని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగన్ మోహన్ రాజు అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాజంపేటకు తీరని అన్యాయం చేసిందని, చేసిన తప్పులను ఒప్పుకోకుండా వైసీపీ వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారని,కలిసికట్టుగా ఐక్యమత్యంతో జిల్లా కేంద్రాన్ని సాధించుకుందామని పార్టీ నాయకులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, బాపనయ్య నాయుడు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడెక్కిన రాజంపేట జిల్లా కేంద్ర ఉద్యమం

ఈనెల 19న ప్రజా గర్జనకు జేఏసీ పిలుపు



నిరాహార దీక్షలో చేస్తున్న ఆర్య వైశ్య సంఘం నాయకులు



10 వ రోజుకు చేరిన వైసిపి రిలే దీక్షలు




ఉద్యమ పోరులో అన్నమయ్య నినాదం

రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త

రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైన ఉద్యమం వేడెక్కింది. రాజంపేట ,రైల్వే కోడూరు రెండు నియోజకవర్గాల ప్రజలతో కలిసి ఈనెల 19న పెద్ద ఎత్తున ప్రజా గర్జన నిర్వహించాలని జేఏసీ నిర్ణయం తీసుకుంది .ఈ మేరకు జేఏసీ నేతలు ప్రజలు వేలాదిగా తరలివచ్చి రాజంపేట జిల్లా నినాదం కూటమి ప్రభుత్వానికి తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం నిరాహార దీక్షలకు ఆర్యవైశ్య సంఘం మద్దతు ప్రకటించింది. నిరాహార దీక్షలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కూర్చున్నారు. మరోవైపు సాయంత్రం నిరాహార దీక్ష విరమించే ముందు జేఏసీ నేతలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాత బస్టాండ్‌లో మోకాళ్లపై నిలబడి జిల్లా కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజంపేట జిల్లా కేంద్ర సాధనా సమితి సభ్యులు అబ్బూరి ప్రభాకర్ నాయుడు, పూల భాస్కర్, లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం కోసం నిరసన వ్యక్తం చేశారు.ఐదవ వ రోజు రిలే నిరహార దీక్షలులో పాల్గొన్న ఆర్య వైశ్య నాయకులు తలిశెట్టి రమేష్, రవి కుమార్, నరసింహ,పురుషోత్తం చంద్ర మాణిక్యం, సుబ్రమణ్యం, శివ, చల్లా సుధాకర్, రాజ శేఖర్ నాయక్, డిఎస్‌రావు, నీలి ఈశ్వరయ్య, టీడీపీ నాయకులు నాగముని ఆచారి కొల్లి రెడ్డియా, మంద శ్రీను, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, వాణి తదితరులు పాల్గొన్నారు. ఐదవ రోజు రిలే నిరహార దీక్షలకు మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బనరసయ్య, రాజంపేట టీడీపీ రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్, అర్బన్ అధ్యక్షుడు డిఆర్ ఎల్ మణి, సంజీవ నాయుడు, బాసి నేని వెంకటేశ్వర్లు నాయుడు దీక్షల్లో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. మరోవైపు మున్సిపల్ వైస్ చైర్మన్ మరి రవి కుమార్ చేపట్టిన రిలే దీక్షలు పదో రోజుకు చేరాయి. ఆదివారం దీక్షలో ఎమ్మెల్యే ఆకిపాటి అమ్మనారెడ్డి ,వైసీపీ నందలూరు మండల కమిటీ అధ్యక్షుడు గోపి, పలువురు నందలూరు నేతలు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ సిఎంచే చిన్నారికి ప్రశంసలు



చిన్నారిని ప్రశంసిస్తున్న సిఎం

మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ఆ చిన్నారిపేరు ఆర్.సాయి నిహీరా వయస్సు ఆరేళ్ళు మాత్రమే కానీ ఆ చిన్నారి నోటి నుంచి వచ్చిన ఆంగ్ల అక్షరాలు చూస్తే ఎవరైనా ఆశ్యర్య పోవాల్సిందే. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు, వేలాది మంది జనం సమక్షంలో ఎలాంటి స్టేట్ ఫీయర్ లేకుండా తన తియ్యటి ఇంగ్లీష్ పలుకులును వినిపించే పలువురు చేత శభాష్ అనిపించుకుంది. సాయి నిహీరా మదనపల్లె పటటణం సొసైటి కలనీలో నివాసం ఉంటున్న ఎస్.సేతు, రెడ్డిరాణి మనవరాలు, ఎస్ఎస్.నిశ్చితా, ఆర్ యశ్వంత్ కుమార్తె సాయినిహీరా స్థానిక విజయభారతి స్కూల్‌లో రెండవ తరగతి చదువుతోంది. ఆదివారం మదనపల్లె పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ శతజయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరిగి పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సభలో చిన్నారి సాయి నిహీరాకు మాట్లాడే అవకాశం కల్పించారు. ఆ చిన్నారి స్వర్గీయ ప్రధాని అటల్‌బిహారీ వాజపాయి గురించి ఏ మాత్రం తత్తరపోకుండా ఇంగ్లీష్‌లో మాట్లాడింది. ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవలను తెలియపరిచింది. వాజ్‌పాయి జోహార్, వందేమాతరం అని చెప్పడంతో ప్రజల నుంచి జేజేలు అనిపించుకొంది. ఆ చిన్నారి స్పీచ్ విని సంతోషించిన సిఎం తన దగ్గరకు పిలిపించుకొని కౌగిలించుకొన్నారు. ఈ చిన్నారి పలుకులు సభలో హైలెట్‌గా నిలిచాయి.

# పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమా?

అధికారుల నిరక్ష్యంపై బీటెక్ రవి ఆగ్రహం

పులివెందుల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

పసిపిల్లల ప్రాణాలతో చెల గాటమా అని అధికారుల నిరక్ష్య వైఖరిపై పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తొండూరు మండలం యాదవారి పల్లి గ్రామంలో మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థత కు గురి అయి పులివెందుల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న పథకం నిర్వహణలో అధికారుల నిరక్ష్యం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలవ్వడం అత్యంత బాధాకరమన్నారు. వైద్యులను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థుల కు మెరుగైన వైద్యం అందిం చాలని, వారు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిల్లలకి పెట్టే భోజనంలో నాణ్యత లోపించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనీ పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు అని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. అలాగే, స్కూల్స్‌లో ఫుడ్ క్వాలిటీపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

### ఇంచార్జ్ బిటెక్ రవి ఆదేశాల మేరకు విద్యార్థులకు పండ్లు పంపిణీ

పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ఆదేశాల మేరకు, తొండూరు మండలం యాదవారిపల్లె స్కూల్లో ఫుడ్ పాయిజన్ జరిగి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఆదివారం టీడీపీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి, ఆఫీస్ సిబ్బంది సుబాన్, తదితరులు పండ్లు పంపిణీ చేశారు.



అస్వస్థతకు గురైన విద్యార్థులతోనూ వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న బిటెక్ రవి

## న్యాయవాధి నుంచి సైబర్ నేరగాళ్లు 72 లక్షలు స్వాహా

: కేసు నమోదు చేసిన పోలీసులు

బద్వేలు , డిసెంబర్ 14 (ప్రభాతవార్త) :

సైబర్ నేరగాళ్ల చేతిలో చదువు రాని వారితో పాటు చదువుకున్న వారు కూడా మోస పోతున్నారు. దీనిని బట్టి సైబర్ నేరగాళ్లు ఎంతకు తెగిస్తున్నారో అర్థమవుతుంది. పట్టణంలోని ఓ ప్రముఖ న్యాయవాది నుంచి విడతల వారీగా సుమారు 72,60,000లను ఆర్టీజీఎస్ అకౌంటు ద్వారా సైబర్ నేరగాల్లు స్వాహా చేశారు. సదరు న్యాయవాదికి నకిలీ అరెస్టు వారెంటు చూపించి అతని వద్ద నుంచి విడతల వారీగా నగదును స్వాహా చేసినట్లు తెలిసింది. చివరికి తాను మోసపోయానని గుర్తించిన న్యాయవాది పోలీసులను ఆశ్రయించి తనకు న్యాయంచేయాలని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా పురవీధుల్లో ఊరేగిన ఈశ్వరీమాత

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 14, ప్రభాతవార్త

భూత,భవిష్యత్,వర్తమాన కాలజ్ఞాని అయినటువంటి శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనమరాలు అయినటువంటి శ్రీ శ్రీ ఈశ్వరిదేవి మాత ఆరాధన మహోత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం శ్రీ ఈశ్వరి మాతను పురవీధుల్లో బాణసంచా పేలుస్తూ,బ్యాండ్ మేళాలతో అత్యంత వైభవోపేతంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముందు శ్రీ ఈశ్వరీ దేవి మఠం పీఠాధిపతి శ్రీ శివ కుమారస్వామి అలాగే వేద పండితుల మంత్రోచ్ఛారణ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అనేక మంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఊరేగింపును జయప్రదం చేయడం జరిగింది. కార్యక్రమంలో పీఠాధిపతి తమ్ముడు సంపత్ కుమార్, ఉమాపతి, భాస్కర్ రెడ్డి, సుంకు సురేష్ బాబు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నమయ్య జిల్లాలో పలువురు సిఐల బదిలీలు

రాజంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఉమ్మడి కడప జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాయచోటి రూరల్ సర్కిల్ సిఐగా పని చేస్తున్న వరప్రసాద్ విఆర్ కు బదిలీ చేశారు.రాయచోటి రూరల్ సర్కిల్ సిఐగా గా కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రోషన్ బదిలీ చేశారు. కడప సిసిఎస్ లో పనిచేస్తున్న కృష్ణరాజు నాయక్ లక్కిరెడ్డిపల్లి కు బదిలీ అయ్యారు. లక్కిరెడ్డిపల్లెలో పనిచేస్తున్న కొండారెడ్డిని ఎర్రచందనం టాస్కోర్స్ విభాగానికి బదిలీ చేశారు. టాస్కోర్స్ లో ఉన్న చంద్రశేఖర్ ఆదోని 1 టౌన్ సీఐ గాబదిలీ చేశారు. కర్నూలు విఆర్ లో పనిచేస్తున్న డి.మస్తాన్ వల్లిని అన్నమయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ సిఐగా బదిలీ చేశారు. ఎస్సీ,ఎస్టీసెల్ లో ఉన్న డి.రామాంజనేయుడు ను పొద్దుటూరు 3 టౌన్ కు బదిలీ చేశారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఉన్న ఆదినారాయణ ను కడప డిసిఆర్బీ కి బదిలీ చేశారు. అన్నమయ్య డిసి ఆర్ బి లో పనిచేస్తున్న ఎం. తులసిరామ్ ను వి ఆర్ అనంతపురం రేంజ్ కు బదిలీ చేశారు. బదిలీ అయిన సిఐ లను వెంటనే రిలీవ్ చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉత్తర్వులు జారీ చేశారు.

## జూదారులు అరెస్టు నగదు స్వాధీనం.

చిట్వేలి, డిసెంబర్ 14,ప్రభాతవార్త:

పందెం కాచి, పేకాట ఆడుతున్న నలుగురు జూదారులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. ఆదివారం తమకు అందిన సమాచారంతో తమ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పడమర వైపు గల కంపచెట్ల పొదలలో నలుగురు వ్యక్తులు నగదు కాచి, పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 6300 నగదును, మరియు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

# జెఏసి రిలేనిరసన దీక్షకు వెల్లువెత్తిన మద్దతు






సిద్దవటం,డిసెంబర్ 14 ప్రభాతవార్త

సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను విలీనం చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో రెండు మండలాలల్లో ఒక్కసారిగా నిరసన జ్వాలలు చెలరేగాయి మాధవరం1 గ్రామంలో ఆదివారం 4వరోజు దీక్షకు సంఘీభావంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. వీరిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామ చంద్రయ్య, రాష్ట్ర దూదేకుల సంఘం డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు, సిద్దవటం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మెహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ధశరధ రామా నాయుడు, రాష్ట్ర కల్లు గీత డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ, రామ్మోహన్ నాయుడు, నగేష్ నాయుడు తదితరులు మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట రెండు మండలాలను రాయచోటిలో కలపడం తల్లి బిడ్డలను విడదీయడమేనని కడప నగరానికి మా ప్రజలకు విడదీయరాని బంధం వుందని మా మండలం నుండి కడప పట్టణ ప్రజల దాహార్తిని తీరుస్తున్న విషయాన్ని పెద్దలు గుర్తుంచుకోవాలని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలసి రెండు మండలాల ప్రజల ఆవేదనను తెలియ చేస్తామని అయితే రాజంపేట లేదంటే కడప ఇదే నినాదంతో ప్రాణత్యాగానికైనా వెనకాడమని ముక్త కంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, కళాకారులు, గ్రామ ప్రజలు, జెఏసి సభ్యులు పాల్గొన్నారు.

## కోలాటాల నృత్యాలు చారిత్రాత్మకం



సిద్ధవటం డిసెంబర్ 14 ప్రభాతవార్త

తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు కోలాట నృత్యాలు చారిత్రాత్మకంగా ఉన్నాయని రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయ కర్త అతి కారి కృష్ణ తెలిపారు మండలంలోని వెలుగుపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు గజ్జ పూజ, సాంస్కృతిక కోలాటాల నృత్యాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధిలో తన నివాసంలో మాట్లాడుతూ పురాతనమైన గజ్జ పూజ కార్యక్రమంలో భాగంగా మహిళలు తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా కోలాటాల కార్యక్రమాలు నిర్వహించడం చారిత్రాత్మకంగా ఉన్నాయని రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూచిపూడి, కోలాటాలు సంగీత , మధురమైన కార్యక్రమాల కళాకారులకు మంచి గుర్తింపు ఇస్తుందని, మహాశివరాత్రి పండుగ సందర్భంగా కవర్ధీశ్వర కోనలో కోలాటాలు చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు, కీర్తిశేషులు, మా తల్లిదండ్రులు, అతికారి, రోషమ్మ, వెంకటసుబ్బయ్య పేర్ల మీద బహుమతులు అందిస్తామని తెలిపారు గ్రామంలో కోలాటాల నృత్యాలతో ఒక పండుగ వాతావరణంగా ఏర్పడిందని విద్యార్థులు విద్యతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మీలో ఉన్న నైపుణ్యత గుర్తించేందుకు కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమినేతలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాజ ఓబులయ్య విజయ్, పసుపులేటి గంగయ్య, మహబూబ్ బాషా, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

## శీతాకాలంలో పిల్లల ఆటపాటలు..




కడప కార్పొరేషన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:

శీతాకాలంలో పాలకొండల దగ్గరలోని కడప శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక కళావేదిక పైన పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన ఆర్. కె డాన్స్ విద్యార్థి విద్యార్థులచే శాస్త్రీయ నృత్యాలు పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకును అల్లరించినాయి. రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో గొబ్బియాలో పాటలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు.

## సమస్యలు తీర్చండి అంటూ గ్రామస్తుల ఆవేదన..



సుండుపల్లె, డిసెంబర్ 14,ప్రభాతవార్త :

మండల పరిధిలో ని మడితాడు గ్రామపంచాయతీ గ్రామస్థుల పిలుపు మేరకు రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నేత రామా శ్రీనివాస్ గ్రామస్తులతో మమేకమై క్రింది విషయాలు చర్చించడం జరిగిందని ఆయన తెలిజేశారు. చింతమాకుల వడ్డేపల్లి నుంచి సుంకర వాండ్లపల్లి మరియు గులికుక్కబావి వరకు దాదాపు రెండున్నర నుంచి మూడు కిలోమీటర్ల మేర రోడ్డు మరియు మద్దెల వంకపై ఎత్తైన వంతెన లేక వర్షకాలంలో రోజువారీ వ్యక్తిగత,ఉద్యోగ రిత్యా పనులు మీద స్థానికులు, పొలాల్లోకి అన్నదాతలు, వ్యవసాయ పనులకు రైతులు, ఉపాధి పనులకు శ్రామికులు, పశువులు జీవాలు బీటలు మేపుటకు కాపరులు, స్కూళ్ళకు కాలేజీలకు చదువుకునే పిల్లలకు రాకపోకలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేసారు. అదేవిధంగా అనారోగ్య భారిన పడే రోగులకు అత్యవసర వైద్యం లేక చాలామంది చనిపోతున్నారని వాపోయారు. ఈ సమస్యలకై రామా శ్రీనివాస్ స్పందిస్తూ అటు ఎన్డీయే కూటమి ప్రభుత్వ పెద్దలకు చేరవేసి ఇటు ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా మీ సమస్యలకు పరిస్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పలువురు ప్రముఖులు స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌పై కేసు నమోదు

సిద్ధవటం డిసెంబర్ 14 ప్రభాతవార్త

కడప చెన్నై జాతీయ రహదారి చాముండేశ్వరి పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ బాబయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆదివారం మాట్లాడుతూ కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలోని చాముండేశ్వరి పేట వద్ద ఆకురోపల్లె పల్లె గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు దీపం సంటయ్య ఇంటింటి చెత్త సేకరణ చేస్తుండగా శుక్రవారం తాడిపత్రి నుండి తిరుపతికి వెళ్తున్న ఆర్టీసీ హెయిర్ బస్సు ఢీకొట్టడంతో తలకు, భుజానికి, బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్య సేవలు కోసం 108 అంబులెన్సులో కడప రిమ్స్ తరలింపు చేశామని బాధితుని కుమార్తె సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ వెంకటరామిరెడ్డి పై శనివారం కేసు నమోదుచేసి విచారిస్తున్నామని ఏఎస్ఐ బాబయ్య తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ముద్దనూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగ రెండు మోటారు వాహనాలు డీ కొన్న ఘటన ఆదివారం చోటు చేసుకుంది. నాలుగు రోడ్ల కూడలి నుండి స్కూటీ లో హరీష్ కుమార్ రెడ్డి వస్తుండగా ఎదురుగా పల్సర్ బైక్‌లో రాజు వేగంగా డీ కొని ఒకరికి కాలు విరిగి మరొకరికి తలకు గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## భూ వివాదంలో ఇరు వర్గాలు ఘర్షణ కేసు నమోదు

ముద్దనూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని మంగపట్నం గ్రాములో భూ వివాదంలో ఇరు వర్గాలు ఘర్షణ కేసు నమోదు చేశామని ఎస్ఐ మైనుద్దిన్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నాగరాజు నాయుడు అదే గ్రామునకు చెందిన నాగేంద్ర నాయుడులకు భూమి విషయములో గత కొంతకాలంగా తగాదాలు ఉండగా శనివారం పొలంలో కంప చెట్లు తొలగిస్తుండగా ఇరువురు వర్గాల వారు ఘర్షణ పడడంతో ఇరు వర్గాలకు రక్త గాయాలు కాగా జమ్మలమడుగు ,ప్రొద్దటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. ఈ విషయం మీద ఇరువర్గాలకు చెందిన 15 మంది మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## వేంపల్లిలో వైసీపీకి షాక్ మీద షాక్‌లు



వేంపల్లి: డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

కడప జిల్లాలోని వైఎస్ జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వేంపల్లి మండలం అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది (అడ్వకేట్) వెన్నపూస ఈశ్వర్ రెడ్డి తన కుటుంబంతో పాటు, గ్రామానికి చెందిన పలు ఇతర కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వీరికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు పేర్ల పార్థసారథి రెడ్డి, వేంపల్లె ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి, వేంపల్లి మండల కన్వీ నర్ రామ ముని రెడ్డి, మాజి గ్రంథాలయచైర్మన్ బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్, టీడీపీ నాయకులు,బక్షు, గౌస్ (ముండోడ్ ), భాస్కర్, చలపతి, పాపి రెడ్డి, బీజేపీ నాయకులు హరి ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి బలహీన పడుతోంది




వేంపల్లె డిసెంబర్ 14:(ప్రభాత వార్త)

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలహీన పడుతోందని, బలహీన పడిన ఆ పార్టీని కొంతమంది తమ పదవులు, స్వార్థ ప్రయోజనాల కోసం విపరీతమైన టెన్షన్ కీ దారి తీస్తోందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలిసులను అడ్డం పెట్టుకుని టిడిపి నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వేంపల్లె మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామంలోకి ఆ పార్టీ నాయకులు రావడంతో ఊరు మొత్తం ఖాళీ చేయడమే దీనికి నిదర్శనమన్నారు. ఇళ్లకు తాళాలు వేసి గ్రామస్తులు వైఎస్ఆర్సీపికీ మద్దతుగా నిలిచారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజాస్వామ్య బద్దంగా జరగాలని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరుకున్నారన్నారు. వైఎస్ఆర్సీపిని ఎదుర్కొనలేక టిడిపి నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ వైపు అడుగులు శోచనీయం

వేంపల్లె:డిసెంబర్ 14:(ప్రభాత వార్త)



ప్రైవేటీకరణ వైపు విశాఖ ఉక్కు అడుగులు పడడం శోచనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో 32 విభాగాలను ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయం, వీటిలో ప్రధానమైన ఉత్పత్తి విభాగానికి టెండర్ కీ పిలవడంపై మండిపడ్డారు. ప్రైవేట్ పరం లేదంటూనే వడివడిగా అడుగులు పడుతున్నాయని, ఇంత జరుగుతున్నా చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందని, గడిచిన 18 నెలల్లో రూ.2,66,175 కోట్లు అప్పు చేసి రికార్డు సాధించిందని ఎద్దేవా చేశారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకంలో తరచూ అపశ్రుతులు కలుగుతున్నాయని, జిల్లాలోని తొండూరు మండలం యాదవవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటించి 9 మంది విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడ్డారని తులసిరెడ్డి అన్నారు. ఇలాంటి పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సూచించారు.

## ఇరువరీ కుటుంబాలకు పరామర్శ

వేంపల్లి: డిసెంబర్ 14 (ప్రభాత వార్త)



సీనియర్ రాజకీయ నాయకుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సింగా రెడ్డి జయరాం రెడ్డి ఇటీవలనే హైదరాబాదు యశోద ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని వేంపల్లికి వచ్చారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ నాయకుడు ,వైకాపా నాయకుడు అయిన బాబు అల్లుడు వెంకటసుబ్బయ్య ఇటీవలనే బెంగళూరులో శస్త్ర చికిత్స చేయించుకుని వేంపల్లి కి వచ్చారు. ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు జయరాం రెడ్డిని ,వెంకటసుబ్బయ్యను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామ కమిటీలే పార్టీ పట్టుకొమ్మలు..



వేంపల్లె :డిసెంబర్ 14: ప్రభాతవార్త

గ్రామ కమిటీలే పార్టీకీ పట్టుకొమ్మలని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం స్థానిక 6వ ఎంపిటిసి పరిధిలోని గురుగువీధి, ఎంపిటిసి పద్మా జయలక్ష్మీ, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా విభాగాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీటీసీ, కన్వీనర్లు మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా నియామకమైన పదవుల పట్ల అంకిత భావం కలిగి బాధ్యతగా పని చేయాలన్నారు. దీంతో పాటు ప్రజల్లోకి పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, యువ నాయకుడు రోహన్ నాగిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, మైనారిటీ కన్వీనర్ షేక్షావలి, ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబిబుల్లా, నాయకులు చలపతి, ప్రవీణ్, సంపత్, గంగారావు, కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బాబాఫకృద్దీన్, అచ్చుకట్ల ఖాదర్, సిలార్ బీ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన పాలకవర్గం ఎన్నిక

రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త

రాజంపేట వాసవీ కాంప్లెక్స్ లో ఆదివారం 2026 సంవత్సరముకు వాసవి క్లబ్ రాజంపేట నూతన కమిటి ఎన్నిక జరిగింది. రాజంపేట వాసవీ క్లబ్ అధ్యక్షుడుగా పెండ్యాల దనుష్,కార్యదర్శి బి. సత్య హేషల్ విఘ్నేష్, కోశాదికారి టి.చైతన్యను 2026 క్యాబినెట్ ట్రెజరర్, అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ వాణిజ్య విభాగం అద్యక్షులు, రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్ గుప్తా, కార్యదర్శి నరేంద్ర, కోశాధికారి శివ బాలాజీ, రాజంపేట శ్రీ రాఘవేంద్ర వైశ్య యుత్ అధ్యక్షుడు సనిసెట్టి నరేష్, కార్యదర్శి మురళి, కోసాదికారి హేమంత్ మరియు ఆర్య వైశ్య నాయకులు సనిసెట్టి మురళి, సనిశెట్టి నరసింహ, మధు, ఇంద్ర, చంద్ర, నరసింహ, కల్యాణ్, పేరకం కృష్ణ, రాజా శ్రీనివాస్ తదితరులు నూతన కమిటీని సన్మానించడం జరిగింది.

## తనలా ఉన్నవారికి ఉపాధి ఇస్తూ..

**ఒక్క అవకాశమివ్వండి. నా శరీరానికే సమస్య. నా మెదడుకు కాదు.. ఇంటర్వ్యూకు వెళ్లిన ప్రతిసారి అక్కడివారికి దిశా పాండ్యా చెప్పే మాటే ఇది! అయినా 17 తిరస్కరణలు తప్పలేదు. అలాంటి తను ప్రముఖ సంస్థల్లో పనిచేసింది. అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనలా సమస్య ఉన్నవారికి ఉపాధి అవకాశాలూ చూపిస్తోంది. ఇంతకీ ఎవరీమె? ఏమిటామె సమస్య !**

నాన్న సలహా మేరకు డిజెబిలిటీ సర్టిఫికెట్ తెచ్చుకుందామని గవర్నమెంట్ ఆఫీసుకి వెళ్లింది దిశ. ఒక కళ్లు లేని అమాయిని సాయమడిగితే తన దఖాస్తునీ పూర్తిచేసింది. అప్పుడా అమ్మాయి 'మీ సమస్యేంటి' అనడిగితే నేను 'మరుగుజ్జు' అని సమాధాన మిచ్చింది దిశ. అర్థం కాలేదా అమ్మాయి దీంతో 'నా కాళ్లూ చేతులూ మిగతావారి కంటే చిన్నగా ఉంటాయని చెప్పింది దిశ. దానికామె అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి కదా! అలాంటప్పుడు నీకు నువ్వు లోపమున్న వ్యక్తిగా ఎందుకు చెప్పుకొంటున్నావ్ అనడిగిందట. ఆలోచనలో పడిన దిశ సర్టిఫికెట్ తీసుకోకుండానే వెనుదిరిగింది. దిశ ఎత్తు 4.2అడుగులే. ఈమెది ముంబయి. జన్యులోపం కారణంగా అలా పుట్టింది. ఆటలన్నా, డాన్స్ అన్నా ప్రాణం. కానీ స్కూల్లో తోటివిద్యార్థులు చేర్చుకునేవారు కాదు. పెద్దయ్యేకొద్దీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏం చేసినా ఏడిపించేవారు. బయటికి వెళ్లాలంటేనే భయపడేది. ఈ క్రమంలో కాలేజీలో ఫెయిల్ అయ్యింది.

**ఆటల్లోనూ అడుగుపెట్టి ....** ఆమె అమ్మానాన్నలదీ ఇదే సమస్య. అయినా కూతురిని అన్నింటా ప్రోత్సహించే వారు. అలాంటిది ఆమె ఫెయిల్ అయ్యేసరికి తండ్రి దిగులుపడ్డాడు. ఆయన్నలా చూడలేకపోయింది దిశ. అందుకే ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రాఫిక్ డిజైనింగ్ చేసింది. ఆపై డిగ్రీ పూర్తయ్యింది. రెండు డిగ్రీలతో మంచి ఉద్యోగం ఖాయం. నాన్న ముందు గర్వంగా నిలబడొచ్చు అనుకుంటే.. అర్హతలన్నీ సరే కానీ.. మీరు ఉంటే ఇతరులు ఇబ్బందిగా ఫీలవుతారు అని తిరస్కరించేవారు. అర్హత ఉన్నా రూపం కారణంగా తిరస్కరించడంతో కుంగిపోయింది. దీంతో ఆమె తండ్రి మనకీ డిజెబిలిటీ సర్టిఫికెట్ ఇస్తారు. దాంతో అయినా ప్రభుత్వోద్యోగం పొందొచ్చు. ప్రయత్నించు అన్నారట. కానీ ఆ కళ్లు లేని అమ్మాయి మాటతో దాన్ని వదిలి సొంతంగా ఉద్యోగం ప్రయత్నించింది దిశ. హెచ్‌డిఎఫ్‌సీ, బిస్లరీ వంటి ఎన్నో సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేసింది. ప్రస్తుతం రిచ్ ఇండియా క్రియేటివ్ హెడ్. అనుకోకుండా రైల్లో పరిచయమైన మరో వ్యక్తి స్ఫూర్తితో త్రో బాల్‌లో రాణించింది. నేషనల్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్, మారథాన్లలోనూ పాల్గొంటోంది.

**వారికి సాయపడాలనే...** తనలా ఎంతోమంది ఇబ్బంది పడటం గమనించంది దిశ. వాళ్లకి సాయపడాలని 2018లో లిటిల్ పీపుల్ ఇండియా (ఎల్‌పిఐ) ప్రారంభించింది. దీనిద్వారా మరుగుజ్జులకు ఉద్యోగాలు, క్రీడల్లో అవకాశాలను చూపిస్తోంది. దీనికోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలనూ చేసుకుంది.

## మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు



**ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్విక వేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టినట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని.** పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడి పోతారని, అది వారికే లాభా దాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహారిస్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశు పాలుని నూరు తప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్న ప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయోపాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి, వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వగ్నుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసగ్నుడు.



సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలోలుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహాఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్థునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వగ్నుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడు బలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు.

## పప్పుల్ని ఎందుకు నానబెట్టాలంటే?

**ముందు పప్పుల్ని, కాయధాన్యాల్ని ఎందుకు నానబెడతాం? బాగా నానితే త్వరగా ఉడుక.. అంటారా? ఇది కరక్టే కానీ.. దీనివల్ల ఇవి త్వరగా జీర్ణమవడంతో పాటు.. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి బాగా అందుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు. మరి, ఇంతకీ ఏ పప్పును ఎంతసేపు నానబెట్టాలి? ఎలా నానబెట్టాలి? వంటి విషయాల గురించి తెలుసుకుందాం.**

కంది, పెసర, శెనగపప్పులతో పాటు రాజ్మా గింజలు, కాబూలీ శెనగలు.. మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటాం. అయితే వీటిని వండుకునే ముందు కొన్ని గంటల పాటు నానబెట్టడం మనకు అలవాటే నిజానికి ఈ ప్రక్రియ వల్ల అవి త్వరగా ఉడకడంతో పాటు జీర్ణ వ్యవస్థకూ మేలు నిపుణులు చెబుతున్నారు. నానబెట్టడం వల్ల వీటిలో ఉండే ఫైట్స్ అంటే ఎంజైమ్ యాక్టివేట్ అవుతుంది. ఇది పప్పుల్లోని పోషకాల్ని శరీరం సులభంగా గ్రహించేలా చేస్తుంది. అంతేకాదు.. నానబెట్టే ప్రక్రియ వల్ల వాటిల్లోని అమాయిలేజ్ అనే సమ్మేళనం యాక్టివేట్ అయి.. పప్పులు, కాయధాన్యాల్లోని చిన్న పిండి పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. చేసి.. అవి త్వరగా జీర్ణమయ్యేందుకు సహకరిస్తుందట. ఫలితంగా కడుపుబ్బరం.. జీర్ణ సమస్యలకు దూరంగా ఉండొచ్చు అంటున్నారు నిపుణులు.



**ఎంతసేపు నానబెట్టాలి?**

పప్పులు, కాయధాన్యాలు.. ఇలా ఒక్కో రకాన్ని బట్టి దాన్ని నానబెట్టే సమయం ఉంటుందంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. ✦. పెసలు, మినుములు.. వంటి ముడిపప్పుల్ని 8-12 గంటల పాటు నానబెట్టాలి. 3.పెసర, కంది, శెనగ, మినప్పప్పు.. వంటి వాటిని 6-8 గంటలు నాననివ్వాలి.

✦ ఇక రాజ్మా, శెనగలు, కాబూలీ శెనగలు.. వంటి కాయధాన్యాల్ని 12-18 గంటలు నానబెట్టడం మంచిది. ఇక ఇంత సమయం లేదనుకునేవారు రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే వండుకున్నా సరిపోతుంది. చాలావరకు పాలిష్ చేసిన పప్పులే మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ వీటిలో కృత్రిమ రంగులు, పురుగులు పట్టకుండా కొన్ని పౌడర్లు కలుపుతారు. ఇక మెరుపు కోసం కొన్నింటి నైలాన్, మఖ్మల్, లెదర్ పాలిష్ కూడా చేస్తారు! ఇలాంటివన్నీ ఆరోగ్యానికి హానికరం. కాబట్టి వీటిని నానబెట్టే ముందు, వండుకునే ముందు బాగా శుభ్రం చేసుకోవాలంటు న్నారు నిపుణులు.

ఈ కోసం.. ✦ కావాల్సిన పప్పును గిన్నెలోకి తీసుకొని 34 సార్లు చేత్తో నలుపుతూ నీటితో కడగాలి.

✦ ఆపై అడుగున బోసిన జల్లెడ లాంటి వాటిలోకి ఈ పప్పును తీసుకొని.. కుళాయి నీటి కింద మరోసారి కడగాలి.

✦ ఇప్పుడు గిన్నెలో పప్పు తీసుకుని నీళ్లు పోసి నానబెట్టాలి. .. తిరిగి వండుకునే ముందు మరో రెండుమూడు సార్లు కడగడం వల్ల వాటిపై ఉండే రసాయనాలు, పాలిష్ తొలగిపోతాయి.

## చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు

బద్వేలు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వం 2011లో నియమించిన సి.ఆర్. ఎం. టి (క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్) వ్యవస్థలో పనిచేస్తున్న వారందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని ఎన్‌టిఏ నాయకులు మానుగుంట రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా చాలిచాలని జీతాలతో పని చేస్తున్న వారిని ప్రభుత్వం విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే డీఎస్సీలో ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వాలని, వారిని అనుకూల ప్రాంతాలకు వెళ్లే విధంగా క్లస్టర్ ఏబిను రద్దుచేసి బదిలీలు కూడా చేపట్టాలని కోరారు. అంతేగాక వారికి నిర్దిష్ట విధానాలను ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పీఎఫ్ మరియు అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. దీంతోపాటు వారి కుటుంబాలలో కూడా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరారు.

## పేద రెడ్లను ప్రభుత్వం ఆదుకోవాలి



బద్వేలు అర్బన్, డిసెంబర్ 14, (ప్రభాతవార్త):

రెడ్డి కుటుంబాలలోను పేదలు ఉన్నారని ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకోవాలని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం భూపాల్ రెడ్డి. రాష్ట్ర ఉపాధ్యకులు వెంకటసుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకర్ల సమావేశంలో నూట్లాడుతూ అన్ని కులాల కంటే రెడ్ల పరిస్థితి దారుణంగా ఉందని సాగు చేసిన పంటలు చేతికందక అప్పుల పాలవుతూ పిల్లలను సరైన చదువులు చదివించుకోలేని పరిస్తితిలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అదుకోవాలని ఆయన కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు నూతన ఎన్నిక చేసినట్లు తెలిపారు.

## మహాసభకు విరాళాల సేకరణ



బద్వేలు అర్బన్ , డిసెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీ జాంబవంత నగర్ నందు సిఐటియు అఖిలభారత మహాసభల విరాళాల సేకరణ. డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదంకై ఆదివారం (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని జంబవంత నగర్ లో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయని,ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది కార్మిక ప్రతినిధులు, 10 దేశాల నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు దియ్యాలహరి, కాలువ శివకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు, మున్సిపల్ యూనియన్ ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన బాధితుల వివరాల సేకరణ

పెనగలూరు డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందినకి నాగిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి మరియు ఇతరులు హైకోర్టు నందు దాఖలు చేసిన డబ్ల్యూ పి ( పిల్ ) నంబరు 119 / 2022 నందు సోమశిల ప్రాజెక్టు పేస్ 2 కారణంగా వైఎస్ఆర్ కడప జిల్లా మరియు అన్నమయ్య జిల్లాలో ముంపునకు గురి అయినటువంటి 54 గ్రామాల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు ఇవ్వలేదని కోర్టును ఆశ్రయించి ఆశ్రయించినందున సదరు హైకోర్టు వారి ఆదేశాల మేరకు పెరగలూరు మండలం నందు సోమశిల ప్రాజెక్టు ముంపునకు గురైన గ్రామాలకు సంబంధించి అవార్డుదారులను గుర్తించి రికార్డులను పరిశీలించి వారికి ఎక్స్ గ్రేషియా పంపిణీ చేయుట కొరకు బెంగళూరు మండలం నందు గల గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు మరియు గ్రామ రెవెన్యూ సహాయకుల తోటి విచారణ బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది కావున ఈ దిగువ తెలిపిన విధముగా అవార్డుదారుల వారి యొక్క వివరములను సంబంధిత టీమ్లకు అందజేయవలసిందిగా కోరడమైనది సమర్పింప వలసినవి ఆధార్ కార్డు నకలు అవార్డు నకలు బ్యాంక్ అకౌంట్ పుస్తకము నకలు రైస్ కార్డు (1) పేర్లకుంట తాసిల్దార్ వారి కార్యాలయం 16 12 2025 మరియు 16 12 2025 (2) మరల బైలు తాసిల్దార్ వారి కార్యాలయం 16 మరియు 17న తెలిపిన విధముగా విచారణ బృందాల వివం^ములు జతపరచారన్నారు.

## ఫలప్రదమైన జాతీయ లోక్ అదాలత్

బద్వేలు లీగల్, డిశంబరు 14, ప్రభాతవార్త:

రాష్ట్ర అత్యున్నత న్యాయస్థాన ఆదేశానుసారం కడప జిల్లా న్యాయస్థాన సూచనల మేరకు బద్వేలు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిశంబరు నెల 13వ తేదీన బద్వేలు న్యాయస్థాన ప్రాంగణము నందు మండల న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి, బద్వేలు వారి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ జయప్రదమైనది. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఒకటవ బెంచ్ అధ్యక్షులుగా వై.జె.పద్మశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి, బద్వేలు, రెండవ బెంచ్ అధ్యక్షులుగా పి.ముకేష్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బద్వేలు వ్యవహరిస్తూ రాజీపడదగ్గ రు.34,27,807/-లు విలువ గల 214 క్రిమినల్ వ్యాజ్యములున్నూ, రు.64,20,252/-లు విలువ గల 33 సివిల్ వ్యాజ్యములున్నూ, రు.1,64,300/-లు విలువ గల ఎస్‌టిసిఎస్ కేసులు మొత్తం 247 వ్యాజ్యములను పరిష్కరించడమైనది. ఈ సందర్భంగా అధ్యక్షులు వక్కాణిస్తూ సమాజంలో వివాదములకు తావివ్వకూడదని, ప్రజలెల్లరూ సఖ్యత కలిగి వివాదాలను సాధ్యమైనంత వరకూ సానుకూలంగా తమకు తామే లేదా మేధావులైన మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకొనవలసినదేగానీ వ్యయ ప్రయాసలకు ఓర్చి న్యాయ స్థానాలను ఆశ్రయించుట వలదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమానికి బద్వేలు బార్ అసోసియేషన్ కార్యవర్గము, ప్రముఖ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, పోలీసు సిబ్బంది, కక్షిదారులు, ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి



లక్కీరెడ్డిపల్లి ; డిసెంబర్ 14 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి టౌన్లో 1,4 వార్డులలో ఆదివారం సిపిఐ బృందం నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసు, లు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు పాత నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ఇందుకు నిదర్శనం గత 20 సంవత్సరాల క్రితం వేంపల్లి రోడ్డు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల కడప రోడ్డు వరకు మట్టి తో బైపాస్ రోడ్డు వేశారు, కానీ వర్షానికి పెద్ద పెద్ద గుంతలు లాగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న బైపాస్ రోడ్డుకు సీసీ రోడ్డుగా మంజూరు చేయాలని, అలాగే లాలా స్ట్రీట్ లో డ్రైనేజీ కాలువలు లేక ఇళ్ళ ముందే మురికి నీరు చేరి తద్వారా దోమల వాలి పిల్లలు పెద్దలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, సీసీ రోడ్లు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



పులివెందుల డిసెంబర్ 14 ప్రభాతవార్త :

2026 పులివెందుల వాసవిక్లబ్‌కి సంబంధించి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మాలేపాటి హరి బాబును సెక్రటరీగా పబ్బతి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్‌గా మెంటా హరికిషన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణా మూర్తి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ మేడం దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం, రీజియన్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు ప్రస్తుతం వాసవి క్లబ్ అధ్యక్షులు రొట్టెలవినోద్ కుమార్, ప్రస్తుతం వాసవి క్లబ్ సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చౌడసముద్రం ఏరులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి



తంబళ్లపల్లె డిసెంబర్ 14 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె - మొలకలచెరువు మండలాల సరిహద్దులోని చౌడ సముద్రం వద్ద గల ఏరుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ ఏరు భారీ వర్షాల సమయంలో సుమారు ఆరడుగుల లోతు నీటి ప్రవాహం వెళుతుంది. ఈ నీటి ప్రవాహం వలన ఈ రహదారులో రాకపోకలు నిలిచిపోతాయి. విధిలేని పరిస్థితుల్లో పలువురు వాహనాలలో ఏరు దాటడానికి ప్రయత్నించి ప్రమాదాలకు గురయ్యారు. తంబళ్లపల్లె మండలానికి చెందిన గంగిరెడ్డి పల్లి, దిగువపాలెం పంచాయతీలకు చెందిన సుమారు 10 గ్రామాలు ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు జరుగుతాయి. భారీ వర్షం కురిసి ఏరు నీటి ఉధృతి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే చౌడసముద్రం ఏటికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గంగిరెడ్డిపల్లిలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టండి



తంబళ్లపల్లె డిసెంబర్ 14 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి పంచాయతీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పంచాయతీలోని గోవిందువారిపల్లె, గిరిజన తండాలు, గంగిరెడ్డిపల్లి లలో పలుచోట్ల సిమెంట్ రోడ్లు, మురికినీటి కాలువలు లేక మురికి నీరు రోడ్లమీద పారుతున్నాయి. వర్షాకాలం ఈ రోడ్లు బురదమయంగా మారి నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి గ్రామంలో మురికినీటి కాలువలతో పాటు సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మూతలు వేయడం మరిచారా!

తంబళ్లపల్లె డిసెంబర్ 14 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో గత రెండేళ్ల క్రితం మసీదు వీధి, సాలె వీధి, సిద్ధారెడ్డి గారి పల్లి లలో మురికినీటి కాలువలు నిర్మించారు. అయితే ఆ కాలవలకు మూతలు వేయక పోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాలువల్లో ప్రవహించే మురుగునీటి వాసన భరించలేక ప్రజలు మూసుకొని పోవాల్సి వస్తోంది. ఈ మధ్యకాలంలో పలువురు ఈ మురికి నీటి కాలువలో పడి గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. గత మూడు మాసాల క్రితం స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, అప్పటి ఎంపీడీవో థామస్ రాజా లు మూతలు వేయడానికి ఇచ్చిన ఆదేశాలు ఫలించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మూతలు వేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముద్దనూరు,డిసెంబర్ 14, ప్రభాతావార్త:

మండలం పరిధిలోని బొందల కుంట సబ్ స్టేషన్ లో అదనంగా 5000 కె.వి.ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తునందున నేడు బొందల కుంట విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బొందలకుంట సబ్ స్టేషన్ పరిధిలో గల చిన్నదుద్యాల,పెద్ద దుద్యాలయ, బదువారిపల్లి ఆరవేటి పల్లి , దేనేపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని రైతులు వినియోగదారులు సహకరించవలసిందిగా ట్రాన్స్కొ ఏ ఈ శ్రీనివాసులు రెడ్డి కోరారు.

## పీలేరు రెవెన్యూ డివిజన్ ఏపీ సర్వేయర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా రమేష్ బాబు



కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

పీలేరు డిసెంబర్ 14 ప్రభాతవార్త:

పీలేరు రెవిన్యూ డివిజన్ ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పీలేరు మండల సర్వేయర్ రెడ్డిశేఖర్, సంబేపల్లి మండల సర్వేయర్ హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎన్నికల నిర్వహణాధికారిగా మదనపల్లి డివిజన్ మాజీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రపాణి నాయుడు వ్యవహరించారు. నూతన పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పీలేరు, కెవి పల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి, సదుం, సోమల మండలాల్లో పనిచేసే సర్వేయర్లు పాల్గొని నూతన కమిటీని ఎందుకు ఇవ్వడం జరిగింది. పీలేరు రెవెన్యూ డివిజన్ అధ్యక్షులుగా సి. రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా ఎన్. హర్షద్ అయూబ్ ఖాన్, కార్యదర్శిగా జి. శరత్ కుమార్, జాయింట్ సెక్రటరీగా సి. అన్నపూర్ణ, కోశాధికారిగా బి. విజయ్ కుమార్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా జి. మీనా, ఎం. మనోజ్ కుమార్, ఎస్. పవన్, పి. పవన్ కుమార్, బి. అనిల్ కుమార్ రెడ్డి, కె. గోపి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకున్నారు.

కూటమి బలోపేతానికి

## ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలి



అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పీలేరు డిసెంబర్ 14 ప్రభాతవార్త:

కూటమి పార్టీ బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త అండగా నిలవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రహమతుల్లా అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు, చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని ఆరు వార్డులకు గాను రహంతుల్లా ను అబ్జర్వర్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ఆయన ఆదివారం చౌడేపల్లి మండలంలోని ఆరు వార్డులలో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులతో పార్టీ బలోపేతం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఆయన కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ సుడిగాలి పర్యటన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరిన్ని పథకాలు అమలు చేసి ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తున్నారని ఆయన ప్రజలకు, కార్యకర్తలకు టిడిపి అభిమానులకు అవగాహన కల్పించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు, ఐక్యమత్యంతో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొహద్దీన్ భాష, (బుజ్జు) మహిళా నాయకురాలు షమ, మోడల్ కాలనీ మణి తదితరులు పాల్గొన్నారు.

## కెసి కెనాల్‌లో పడి మృతి చెందిన వ్యక్తి గుర్తింపు

మైదుకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

పట్టణ మున్సిపాలిటీ ప్రొద్దుటూరు రోడ్డు బంగ్లా సమీపంలో కేసీ కెనాల్‌లో పడి మృతి చెందిన వ్యక్తి శవం గుర్తించారు. కడప జిల్లా చాపాడు మండలం నాగాయ పల్లె గ్రామానికి చెందిన పిచ్చపాటి వీర ప్రభాకర్ రెడ్డి (38), అను వ్యక్తి ఈనెల 11న తన ఇంటి నుండి బయటికి వచ్చి తర్వాత తిరిగి ఇంటికి వెళ్లకపోగా ఈరోజు ప్రమాదవశాత్తు ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న కెనాల్ లోని నీటిలో పడి చనిపోయి ఉన్న శవాన్ని గుర్తించారు. పోలీసుల సమాచారం మేరకు చనిపోయిన వ్యక్తి భార్య సుభద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణా రెడ్డి మీడియాకు తెలియజేశారు.

## ర్యాలీని విజయవంతం చేయండి

ములకలచెరువు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగే కోటి సంతకాల సేకరణ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తంబలపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో కలసి రాయచోటిలో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోనే వైకాప నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఒంటిమిట్ట ఎస్సైగా శ్రీనివాసులు బాధ్యతలు

ఒంటిమిట్ట డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో ఆదివారం శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ నేపద్యంలో స్థానిక మండల టిడిపి నాయకులు పుష్పగుచ్చములతో ఆయనకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయకులతో మాట్లాడుతూ శ్రీ కోదండరామ స్వామి ఆశీస్సులతో తన శక్తి వంచన లేకుండా బాధ్యతలు నిర్వర్తించి మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని నేర రహిత ప్రాంతంగా మండలాన్ని తీర్చి దిద్దే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని అందుకు తగిన విధంగా తనకు మనోధైర్యాన్ని జగదభి రాముడు ప్రసాదించాలని కోరుకోవడం జరిగింది. ప్రభుత్వము తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ అందరికీ న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, బొడ్డే. వెంకట రమణనాయుడు, బొబ్బిలి రాయుడు, బుజ్జి, భాష పాల్గొన్నారు.



## తాడేపల్లికి కోటి సంతకాల పేపర్లు

మైదుకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

మైదుకూరు నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల చేత చేపట్టిన కోటి సంతకాల పేపర్లు కడప నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి గూడెం ఆఫీసుకు నేడు జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు భారీ జన సమూహం మధ్య కడప వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నుండి భారీ ర్యాలీ జరుగును అందులో భాగంగా మైదుకూరు నియోజవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8:00గంటలకు బయల్దేరాలని నిర్ణయించారు. కావున నాయకులు కార్యకర్తలు మైదుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ దగ్గరికి రావలసిందిగా మైదుకూరు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కె పి లింగన్న తెలియజేశారు.

## ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ఉర్దూ లైబ్రరీ మరియు కంప్యూటర్ సెంటర్, ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లికి మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రతినిధులు వినతి పత్రం ఇచ్చారు. స్థానిక మైదుకూరు రోడ్ కొవ్వూరు గ్రాండ్‌లో ఆదివారం ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లితో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో దాదాపు 70 వేల మంది ముస్లిం జనాభా ఉన్నారని ఇక్కడ ఉర్దూ జూనియర్ కాలేజ్ 3 ఉర్దూ హై స్కూల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 15 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని వీరు ఉర్దూ డిగ్రీ కళాశాల లేనందున విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రెండో అధికార భాషగా ఉర్దూ గుర్తించిందని కావున ప్రొద్దుటూరు పట్టణంలో సత్వరం పై విషయాలను ప్రభుత్వ వెంటనే గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇన్చార్జి ఎండి అయూబ్ ఖాన్,జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ కార్యదర్శి రఫీ, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం,వార్డు మెంబర్ సాబీర్, శాంతినికేతన్ హై స్కూల్ అధినేత షఫీ అహ్మద్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, మెహమూద్, పరాన్, జహీర్ పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతికి నివాళి

రామసముద్రం డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని నడింపల్లె గ్రామ పంచాయతీ దిగువ బొంపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త రవి (45) శనివారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు విజయకుమార్ గౌడు, యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, రవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లవేళలా తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## విగ్రహ ఆవిష్కరణకు తరలిన బిజెపి నాయకులు



రామసముద్రం డిసెంబర్14 ప్రభాతవార్త

మదనపల్లిలో నిర్వహించిన అటల్ మోదీ సుపరిపాలన యాత్రతో పాటు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు రామసముద్రం మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాజ్‌పేయ్ ఆశయాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యమని నాయకులు తెలిపారు. కార్యక్రమాలు విజయవంతం కావాలని కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంజం ఆనంద్, బిజెపి కృష్ణమూర్తి, రవీంద్రనాథ్ రెడ్డి, నవీన్ కుమార్, మహిళలు తదితరులు తరలివెళ్లారు.

## విగ్రహ ప్రతిష్టకు బిజెపి వాసులు



సుండుపల్లె, డిసెంబర్ 14,ప్రభాతవార్త :

వాజపేయి విగ్రహ ప్రతిష్ట సభలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర సింగ్ దామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, సాయి లోకేష్ కలిసి క్రింద విషయాలు చర్చించడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షులు యస్.వి. రమణగౌడ్ తెలియజేసాడు. ధామీ దేశంలో మొదటిసారిగా యూనిఫామ్ సివిల్‌కోడ్‌ను అమలు చేసి చూపిన తీరు,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు ప్రతిరూపం, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కార్యరూపంలో చూపించిన నాయకుడాయన అని కొనియాడారు. గ్రామ సడక్ యోజన, ఉపాధి పథకాలు, సర్వశిక్ష అభియాన్, గ్రామీణ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన నాయకుడు వాజ్ పేయి అన్నారు. అటల్ జీ చూపిన మార్గాన్ని నేటి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలు, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అగ్రస్థానాల వైపు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో సుండుపల్లె బి జె పి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

దువ్వూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దువ్వూరు నుండి ప్రొద్దుటూరుకు వెళ్లే రహదారిలో మురళి నగర్ మెట్టకు సమీపంలో నల్లవాగు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. దువ్వూరు మండలం నేలటూరుకు చెందిన చాగలేటి వీర ప్రతాప్ రెడ్డి(62), అలాగే గోపులాపురం గ్రామానికి చెందిన చిట్టి బోయిన పెద్ద ఎల్లయ్య(60) వీరిద్దరూ దువ్వూరులో పని చూసుకుని మోటార్ సైకిల్ పై వెళుతూ నల్లవాగు వద్ద మోటార్ సైకిల్ రోడ్డు వద్ద ఉంచి వరి పొలం చూసేందుకు వెళ్లారు. వరి పొలం చూసి నడుచుకుంటూ వెళుతుండగా వెనుక వైపు నుంచి బొలేరో వాహనం ఇరువురిని ఢీకొంది. దీంతో వీరిరువురు అక్కడికక్కడే మరణించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు.

## సొంత నిధులతో చెత్త తొలగింపు

చిన్నమండెం డిసెంబర్ 14 ప్రభాతవార్త:

ఆదివారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి చిన్నమండెం టౌన్ లో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరణ చేపట్టి ఆయన ప్రతి విధి విధి తిరిగారు.పలు ప్రదేశాలలో చెత్త పేరుకు పోయి నట్లు ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో ప్రజలు అనారోగ్య కాకూడదు అనే సంకల్పం తో చెత్తను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని టీడీపీ నాయకులు అక్రమ్ ఖాన్ ను ఆదేశించడంతో మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ఆదేశాలమేరకు అక్రమ్ ఖాన్ వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో దగ్గర ఉండి గ్రామంలో ఉన్న మొత్తం చెత్తను తరలించి శుభ్రం చేయించడం జరిగింది, దీంతో స్థానికంగా ఉండే ప్రజలు నిశ్చల్ నాగిరెడ్డి చేయించిన పనికి సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో టీడీపీ నాయకులు అక్రమ్ ఖాన్ మరియు ఐటీడీపి చిన్నమండెం మండల అధ్యక్షుడు షేక్ మొహమ్మద్. ఫీల్డ్ అసిస్టెంట్ నజీమ్ ఖాన్, తంజీర్ ఖాన్,సబీర్ ,గౌస్ ఖాన్ ,తాహిర్ ఖాన్ ఇందులో పాల్గొన్నారు.



# గృహహింస వ్యాజ్యంలో అత్తింటి వేధింపుల కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

(అస్పష్టమైన, సాధారణ ఆరోపణలు కారణంగా కేసు కొట్టివేత)

**బద్వేలు లీగల్, డిశంబరు 14 ప్రభాతవార్త :**
గృహ హింస వ్యాజ్యంలో అస్పష్టమైన మరియు సాధారణ ఆరోపణల ఆధారంగా ఓ మహిళ దాఖలు చేసిన గృహహింస, మానసిక హింస కేసులో అత్త, మామలపై క్రిమినల్ చర్యలను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి నేతృత్వంలోని జస్టిస్ కె. వినోద్ చంద్రన్, జస్టిస్ అతుల్ యస్. చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఆ మహిళ మామ, అత్త, వదినలు దాఖలు చేసిన అప్పీలును అనుమతించింది. కేసును కొట్టివేయడానికి నిరాకరించిన బాంబే హైకోర్టు నిర్ణయాన్ని పక్కన పెట్టింది. వారిపై నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్. లో భారత శిక్షాస్మృతి లోని సెక్షన్-498ఎ (క్రూరత్వం), సెక్షన్- 377 (అసహజ లైంగిక చర్య) మరియు సెక్షన్-506 క్రింద ఆరోపణలు వున్నాయి. ఎఫ్.ఐ.ఆర్.లో నిర్దిష్ట వివరాలు లేకుండా అప్పీలుదారులపై అస్పష్టమైన, సాధారణ ఆరోపణలు మాత్రమే ఉన్నాయని కోర్టు పేర్కొనింది. తన భర్త తనను అసహజ లైంగిక చర్యకు బలవంతం చేసి మానసిక వేధింపులకు గురిచేశాడంటూ ఆరోపించగా అవి భర్తకు మాత్రమే సంబంధించినవని అవి అతని కుటుంబ సభ్యులకు ఎంత మాత్రం సంబంధం లేదని స్పష్టం చేసింది. దిగంబర్ ఎదిరి మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులోని తీర్పును ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రస్తావించి "శిక్షాస్మృతిలోని సెక్షన్ 498-ఎ క్రింద శిక్షార్హమైన నేరాన్ని నిర్ధారించడానికి, బాధితురాలిని క్రూరత్వానికి గురిచేసి వుండాలి అది ఆమెను ఆత్మహత్యకు ప్రేరేపించడం లేదా ఆమెకు తీవ్రమైన గాయాలు కానీ లేదా ప్రాణానికి, అవయవాలకు లేదా ఆరోగ్యానికి తీవ్రమైన గాయాలు లేదా ప్రమాదం కలిగించే ప్రవర్తనకు దారి తీయాలి" అని సర్వోన్నత న్యాయస్థానం నొక్కివక్కాణించింది. "ఎఫ్.ఐ.ఆర్. లో లేదా ఫిర్యాదులో చేసిన ఆరోపణలు, వాటి ముఖవిలువను పరిగణనలోనికి తీసుకుని పూర్తిగా అంగీకరించినప్పటికీ, ప్రాథమికంగా ఏదైనా నేరం జరుగకపోతే లేదా నిందితులపై ఏదైనా కేసును రుజువు చేయకపోతే విచారణను రద్దుచేయడం సమర్ధించబడుతుందే తప్ప అస్పష్టమైన, సాధారణ ఆరోపణలు ప్రాథమికంగా కేసును నడపటానికి దారి తీయవు" అని కోర్టు సుస్పష్టం చేసింది. "ఎటువంటి వివరాలు లేకుండా ఫిర్యాదులో ఇతర సర్వసాధారణమైన ప్రకటనలు చేయబడ్డాయని శిక్షాస్మృతిలోని సెక్షన్-498ఎ క్రింద శిక్షార్హమైన నేరంగా పరిగణించబడటానికి, ఆ నిబంధనకు వివరణలో సూచించిన క్రూరత్వానికి గురిచేసినట్లు పేర్కొనాలని కూడా గుర్తుంచుకోవాలని న్యాయస్థానం ప్రస్తావించింది. భర్త, అతని కుటుంబ సభ్యులు చేసిన క్రూరత్వం తీవ్రమైన గాయాన్ని కలిగించే ఉద్దేశ్యంతో లేదా బాధితురాలిని ఆత్మహత్యకు ప్రేరేపించే ఉద్దేశ్యంతో లేదా తనకు తానుగా తీవ్రమైన గాయాన్ని కల్గించుకునే ఉద్దేశ్యంతో విధిచబడిన స్వభావం కలిగి ఉండాలని కూడా స్పష్టం చేసింది. ప్రస్తుత కేసులో అలాంటి ఆరోపణలు ఏమీ లేవని ఫిర్యాదును పూర్తిగా చదివిన తరువాత, అప్పీలుదారులపై శిక్షాస్మృతి లోని 498ఎ సెక్షన్ క్రింద విచారణకు ప్రాథమికంగా కేసు నమోదు చేసినట్లు కోర్టువారికి అనిపించలేదు" అని వక్కాణిస్తూ ధర్మాసనం తన తీర్పులో పేర్కొనింది. భర్తపై అసహజ లైంగిక ఆరోపణలపై కోర్టు వక్కాణిస్తూ "సెక్షన్-377, సెక్షన్-506 మరియు సెక్షన్-34 క్రింద చేసిన ఆరోపణలు ఫిర్యాదుదారు భర్తకే వర్తిస్తాయని ప్రస్తుత అప్పీలుదారులపై కాదని ఆ విషయంలో ఫిర్యాదు యొక్క మొత్తం సారాంశం పరిశీలిస్తే ఫిర్యాదుదారు భర్తకు సంబంధించిన సంఘటనల ఆధారంగా వారిని ఇరికించాలని చూస్తున్నట్లు తెలుస్తున్నదని ఈ సందర్భంలో అప్పీలుదారులు విచారణను ఎదుర్కోవలసిన ఆరోపణలు ఏమీ లేవు" అని కోర్టు పేర్కొంటూ ఈమేరకు అప్పీలును అనుమతిస్తూ అస్పష్టమైన మరియు సాధారణ ఆరోపణల ఆధారంగా ఓ మహిళ దాఖలు చేసిన గృహహింస, మానసిక హింస కేసులో అత్త, మామలపై క్రిమినల్ చర్యలను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు తే. 26-9-2025 దీన తీర్పును వెలువరించింది. (సైటేషన్ 2025 ఐ.ఎన్.ఎస్.సి.1168 క్రిమినల్ అప్పీల్ 2025 (అరైసింగ్ అవుట్ ఆఫ్ ఎస్.ఎల్.పి క్రిమినల్ 12584/2024) సంజయ్ డి.జైన్ మరియు ఇతరులు ఎదిరి మహారాష్ట్ర ప్రభుత్వం మరియు ఇతరులు)

# హిందువులు దేశభక్తిని పెంపొందించుకోవాలి : శ్రీ స్వరూపానందస్వామి



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ స్వరూపానంద స్వామి

**పీలేరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
హిందువులు దేశభక్తి పెంపొందించుకుని భారత దేశఖ్యాతిని నలుదిశలా వ్యాపింప చేయాలని తిరుపతి శ్రీలలితా పీఠం స్వామీజీ శ్రీస్వరూపానందస్వామి మార్గదర్శకం చేశారు .ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. స్వరూపానందస్వామి మాట్లాడుతూ డాక్టర్ హెగ్గే భారతదేశంలో హిందూ తత్వం వికసింపచేసేందుకు విశేషకృషి చేశారని గత ప్రభుత్వాలు భారతదేశంలో ఆర్‌ఎస్‌ఎస్ ను రద్దు చేయాలని ప్రయత్నించినా హిందువులు ఐక్యంగా ఉంటూ ఆర్‌ఎస్‌ఎస్‌ను అభివృద్ధి చేశారన్నారు. హిందువులు ఇతర మతాలను ద్వేషించకుండా వారి ప్రలోబాలవలలో పడకుండా జాగ్రత్తలు వహించాలని చెప్పారు. సాధువులు కూడా హిందూ సమాజాన్ని గురించి అలోచిస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్ లో ప్రస్తుతం 40 లక్షల మంది కార్యకర్తలున్నారని దీన్ని కోటికి పెంచాలన్న ఆలోచనతో నాయకులు ప్రతి గ్రామంలో హిందూ సమ్మేళనాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలను జరుపుతున్నారని తెలిపారు. ఇటీవల హిందువులపై కొంత మంది ముష్కరులు దాడులకు ప్రయత్నిస్తున్నారని అలాంటి వాటిని హిందూ బంధువులు తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఇంట భగవద్గీత పుస్తకం ఉండాలని దాన్ని చదవాలన్నారు. పిల్లలకు కూడా భగవంతుని గురించి వివరించాలని ప్రతి రోజూ ఆలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని గోవులను పూజించాలని గోరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వివరించారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటించాలన్నారు. చిన్నగొట్టిగల్లు చిన్మయామిషన్ స్వామిజీ శ్రీకృష్ణానందస్వామి మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉండాలని ప్లాస్టిక్‌ను వినియోగించరాదని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం వలన మనకు మంచి గాలి లభిస్తుందని ఢిల్లీలో కాలుష్యం ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అలాంటి దుస్థితి రాకుండా పేడ పిడకలతో హోమాలు జరపడం వలన ఓజోన్ పరిక్షింపబడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏపి ప్రాంత ఆర్‌ఎస్‌ఎస్ ప్రచాకులు విజయఆదిత్య, పీలేరు సమ్మేళన సమితి నిర్వాహకులు కోడి రామకృష్ణారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శశిధర్‌రెడ్డి, రామచంద్రయ్య, రమణ, శ్రీనివాసులు రాయల సుధాకర్, పీవీఎస్ లక్ష్మి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీనికలసిన గ్రంథాలయ చైర్మెన్



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్

**పులివెందుల డిసెంబర్ 14 ప్రభాత వార్త :**
కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన దాసరి భానుప్రకాష్ ఆదివారం పులివెందుల పట్టణంలోని పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నీ తన స్వగృహం నందు బీజేపీ శ్రేణులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన దాసరి భానుప్రకాష్ ను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన కృషి మరింత ఫలప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి శాలువా కప్పి, జ్ఞాపిక అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటుకొన్న సాయిలోకేష్ - సభ విజయవంతం



సాయిలోకేష్‌ను అభినందిస్తున్న ముఖ్యమంత్రి

**మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
మదనపల్లెలో ఆదివారం జరిగిన అటల్‌బిహారి వాజపాయ్ విగ్రహావిష్కరణ, బహిరంగసభ విజయవంతం కావడంతో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తన సత్తాను చాటుకొన్నారు. గత నాలుగు రోజులుగా మదనపల్లెలో సాయిలోకేష్ పర్యటిస్తూ అటల్-మోదీ సుపరిపాలన యాత్ర (అటల్‌ఆశయం-మోదీతో సుసాధ్యం) అనే కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఆయనతో పాటు బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, బర్నేపల్లి రవికుమార్, కిరణ్‌ఓసూరిలు విశేషంగా కృషి చేశారు. వీరి కృషి ఫలితంగా ఆదివారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాదవ్‌ల పర్యటన విజయవంతంతో వారు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌ను అభినందించారు.

# కడప - బెంగళూరు రైల్వేలైన్ పునరుద్ధరించాలి

**కురబలకోట డిసెంబర్ 14 ప్రభాతవార్త**



కడప - బెంగళూరు రైల్వేలైన్‌ను పునరుద్ధరించాలని మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ ఎన్ విజయభాస్కర్ చౌదరి కోరారు. ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప నుంచి పెండ్లిమర్రి, రాయచోటి, వాయల్పాడు, మదనపల్లి, పుంగనూరుల మీదుగా నిర్మించడానికి గత ప్రభుత్వాలు ప్రతిపాదనలు సిద్ధం చేశాయని తెలిపారు. దీనికోసం సర్వేలు, భూసేకరణలు, చేపట్టడం జరిగిందన్నారు. కడప తో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇది కడప మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల చిరకాల కోరిక. దీని నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో రైల్వేలైన్ ఏర్పాటు చేస్తే రెండు జిల్లాల ప్రజలకు బెంగళూరుకు రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమందికి ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పక్కనపెట్టి వైయస్సార్ జిల్లా ముద్దనూరు ముదిగుబ్బ వరకు రైల్వేలైన్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ కల్పించేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వం దీనిపై మరోసారి పునరాలోచించి మదనపల్లి జిల్లా కేంద్రముగా ఆవిర్భవించబోతోంది. కడప - బెంగళూరు రైల్వే లైను మదనపల్లి మీదుగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ప్రభుత్వముపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# దేశం గర్వించదగ్గ మహానేత వాజ్ పేయి



**చిట్వేలి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**
యావత్ భారతావని గర్వించదగ్గ మహానేత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి అని అన్నమయ్య జిల్లా భాజపా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకేపాటి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహిస్తున్న వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు చిట్వేలి నుంచి బిజెపి శ్రేణులతో మదనపల్లికి తరలి వెళ్లారు. కాంస్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ వాజ్‌పేయి భారత రాజకీయాలలో అత్యద్భుతమైన నేత అని, దేశానికి సుపరిపాలన అందించారన్నారు. తన యావత్ జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని,ప్రతిపక్ష నేతలచే పొగడ్తలు అందుకున్న గొప్ప వ్యక్తి భారతరత్న వాజ్ పేయి అన్నారు. అలాంటి మహానేత దేశ రాజకీయాలలో అరుదుగా కనిపిస్తారని ఆకేపాటి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తొంబరపు సుబ్బరాయుడు,యన్నారు దిలీప్ పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణాలకు నిధుల విడుదల



**గాలివీడు, డిసెంబర్ 14(ప్రభాతవార్త):**
రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల ఆలయాల నిర్మాణాలకు రూ.5.40 కోట్ల నిధులు మంజూరైనట్లు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నూలివీడు పంచాయతీ నక్కలవాండ్లపల్లెలో రూ.60 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న రాములోరి గుడి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని మాసాపేటలోని యశోద కృష్ణ ఆలయానికి రూ.80 లక్షలు, సంబేపల్లె మండలంలోని పెద్దబిడికిలో కోదండరామ టెంపుల్‌కు రూ.45 లక్షలు, నడిమిరాజుపల్లి రాములవారి దేవాలయానికి రూ.40 లక్షలు, రాయచోటి రూరల్ మండలంలోని సిబ్యాలలోని అనుంపల్లెలో రాముల వారి టెంపుల్‌కు రూ.74 లక్షలు, భోగ్యంపల్లెలో రామ టెంపుల్‌కు రూ.32 లక్షలు, రామాపురం మండలంలోని ముసల్‌రెడ్డిగారిపల్లెలో రామాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు, దూదేకులపల్లె రామస్వామి టెంపుల్‌కు రూ.28 లక్షలు, పెమ్మాడపల్లెలోని రాముల టెంపుల్‌కు రూ.25 లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలు పూజలు చేసుకోవడానికి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటినీ మరవండి రాజంపేటను గుర్తించండి



**రైల్వేకోడూరు డిసెంబర్ 14 (ప్రభాతవార్త)**
రాయచోటి ప్రాంతాన్ని మరవాలని రాజంపేటను గుర్తించాలని రైల్వే కోడూరు ఈజేఏసీ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక టోల్గేట్ నందు ఈజేఏసీ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, ప్రముఖ డిగ్రీ కళాశాల ఈజేఏసీ చైర్మన్ ముత్యాల పెంచలయ్య, సిల్వర్ బెల్స్ అధినేత ఎంవి కుమార్, విక్టరీ పాఠశాల అధినేత విక్టరీ నరసింహారెడ్డి, ఎస్ వి జూనియర్ కళాశాల అధినేత ఎస్ఎన్ శ్రీనివాసులు, గౌరీ శంకర్ పాఠశాల అధినేత గోపి తో పాటు టిడిపికి చెందిన నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటిలో అసౌకర్యాల నిలయంగా ఉందని రాజంపేట ఇరుప్రాంతాలకు అందుబాటులో ఉన్నదని దీనిపై పాలకులు అధికారులు చొరవచూపి తప్పక రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాయచోటికి వెళ్లాలంటే పలు రకాల ఇక్కట్లు ఎన్నో ఎదురవుతున్నాయని విద్యార్థులను రైతులను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాంతాలకు అనుగుణంగా రాజంపేట ను కేంద్రం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలతో పాటు హేమంత్ మందపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి

**బద్వేలు అర్బన్ డిసెంబర్ 14 : ప్రభాత వార్త :**



అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివనీ వీరి జ్ఞాపకర్తంగా విజయ దివాస్ రోజున, బద్వేల్ ఎక్స్ సర్వీస్ మెన్స్ మరియు మధు రీసర్చ్ ల్యాబ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8 గంటలకు అమర్ జవాన్ స్తూపం, బాలుర ఉన్నత పాఠశాల వద్ద దగ్గర రక్తదాన శిబిరము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మనం చేయు రక్తదానం మరొక ప్రాణాలను కాపాడుతుందనీ, మనమందరం స్వచ్ఛందంగా పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి..



**కడప కార్పొరేషన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
స్థానిక సంస్థలలోను, చట్ట సభలలోను బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కడప జిల్లా బిసి సంక్షేమ సన్ఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. కడప నగర కమిటీ అధ్యక్షులుగా, గొడుగు హరికుమార్, ప్రధాన కార్యదర్శిగా మేకల సురేంద్ర లను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎందుకుంది. అనంతరం రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ చిట్టి బోయినినా సుబ్బారాయుడు, నగర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేయబడిన చిత్తరి నరసింహలను ఘనంగా సన్మానం చేశారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ బిసి ల అభివృద్ధి కి తమ వంతు సహకారం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తాల లింగ మూర్తి, గౌరవ అధ్యక్షులు పత్తురు గురు స్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ గోవింద్ నాగరాజు జిల్లా కార్యదర్శి, ములకాని త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు, చేలో రవి, శ్రీనివాసులు, సుబ్బారాయుడు, కల్యా సుధాకర్, కోశాధికారి సాదుశెట్టి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, సూర్యుడు, బాల సురేష్, తానేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఉచిత గుండె, కంటి, డెంటల్ వైద్య శిబిరం



**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీజీవో కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తాలుక్ యూనిట్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె, కంటి,డెంటల్ వైద్య శిబిరాన్ని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి సహకారంతో ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఉద్యోగులు, పెన్షనర్లు ఎన్జీవో కుటుంబ సభ్యులు వైద్య చికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఏపీ ఎన్జీజీవో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య, ప్రొద్దుటూరు తాలూక అధ్యక్షులు రామసుబ్బయ్య యాదవ్, మైదుకూరు తాలూకా అధ్యక్షుడు చంద్రమోళి, సెక్రటరీ ప్రమీల, కోశాధికారి సదాశివయ్య, వైస్ ప్రెసిడెంట్లు వరప్రసాద్, కె.వి నాగార్జున, పిఐ సంధ్యారాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, నారాయణరాజు, విమెన్ జాయింట్ సెక్రెటరీ సుజాత పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్ సిఎంకు ఎమ్మెల్యే ఘనస్వాగతం

**మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లెలో అటల్ బిహారీ వాజ్‌పాయ్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్‌ధామిని ఆదివారం ఎమ్మెల్యే షాజహన్‌బాషా ఘనంగా స్వాగతించారు. హెలిక్యాప్టర్‌లో విచ్చేసిన ముఖ్యమంత్రిని బిటి కళాశాల హెలిప్యాడ్ మైదానంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు పట్టణంలోని పలువురు టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు ముఖ్యమంత్రిని హెలిప్యాడ్‌లో కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాఖండ్ సీఎంకు శ్రీశైలం ప్రసాదం



ప్రసాదాన్ని అందిస్తున్న రమేష్ నాయుడు

**రాజంపేట, డిసెంబర్14 ప్రభాతవార్త**
మదనపల్లెలో జరిగిన అటల్ మోదీ సుపరిపాలన యాత్ర లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి కి శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ప్రసాదాలను ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ఆదివారం అందజేశారు. ప్రసాదం తీసుకొని సీఎం రమేష్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ,మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంతపురం గంగమ్మకు పూజలు

**లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 14 ప్రభాతవార్త**



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసియున్న గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అన్ని ఏర్పాట్లు చేశారు అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో క్యు లైన్లన్నీ కిక్కిరిసి పోయాయి ఆలయ ప్రాంగణమంతా భక్తులు కిక్కిరిసింది చెల్లు వంశీయులు గంగన్న కుమారులు గంగా ఆంజనేయులు వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వరమ్మ, మార్కండేయ, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హార్ట్‌ఫుల్‌నెస్ ద్యానసంస్థ ఆధ్వర్యంలో 3కె రన్

**మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
పట్టణంలో ఆదివారం హార్ట్‌ఫుల్ నెస్ ధ్యాన సంస్థ ఆధ్వర్యంలో 3కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నుంచి రింగ్‌రోడ్డు వరకు నిర్వహించారు. ఈ 3కె రన్ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ నెస్ ధ్యాన సంస్థ అధ్యక్షులు దాజీ ఆధ్వర్యంలో కన్హా శాంతివనం హైదరాబాద్‌లో ఉచితంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంస్థ మొక్కలు నాటడం అడవులను పరిరక్షించడం, అడవులను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మదనపల్లెలో కూడా ఆసక్తికలిగిన వారికి ట్రైనింగ్ ద్వారా ఉచితంగా ద్యానంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ధ్యానంతో మానిసక ప్రశాంతత, ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని తెలిపారు. 3కె రన్ లో జ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, హార్ట్‌ఫుల్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్లు గురుప్రసాద్, విజయ్ సేతు, టిడిపి యూత్ లీడర్ కట్టా దొరస్వామినాయుడు, సంస్థ జిల్లా ఆర్డినేటర్ బయ్యారెడ్డి, ఎస్.రామలింగారెడ్డి, ట్రైనర్స్ అజమతుల్లాఖాన్, అమర్‌నాథ్, పద్మావతి తదతరులు పాల్గొన్నారు.



3కెరన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

**మదనపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంటు పోటీల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని క్రికెట్‌ను ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. విద్యాబోధనలో ఎప్పుడూ నిమగ్నలై ఉండే ఉపాధ్యాయులకు క్రీడలు కూడా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. క్రీడల్లో ఉపాధ్యాయుల్లో కూడా పోటీతత్వం నెలకొనాలన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయుల్లో క్రీడలు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి క్రీడలు నిర్వహించి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. గెలుపుఓటములను కూడా అందరూ విజయంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



క్రికెట్ బ్యాట్‌పట్టిన ఎమ్మెల్యే

# అమ్మవారికి వెండి మకర తోరణం వితరణ

**బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి వారి ఆదేశాల మేరకే నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలం చిన్న పవని గ్రామ వాస్తవ్యులు వేళ్ళ బ్రాహ్మనాయుడు ధర్మపత్ని హిమ బిందు దంపతులు కనుమ పోలేరమ్మ అమ్మవారికి 13కేజీల 992 గ్రాముల వెండి మకర తోరణంను మేనేజర్ ఈశ్వరయ్య చారి,మఠాధిపతుల కుమారుడు దత్తాత్రేయ స్వామి,సమక్షంలో అందజేశారు. వెండి మకర తోరణంకు వేద పండితుడు శ్రీ ఇడమకంటి జనార్ధన చార్యులు ఆలయ అర్చకులు పవన్ కేశవ పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారికి వెండి మకర తోరణం వితరణ చేశారు.

# నెహ్రూ పార్కును అభివృద్ధి చేస్తాం..

**కడప కార్పొరేషన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
ఆదివారం కడప నెహ్రూ పార్క్‌ను నగర మేయర్ పాక సురేష్ కుమార్ సందర్శించారు. పార్క్ పరిసరాలను, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. పార్క్‌కు నిత్యం వాకింగ్, యోగా చేసే వారు మేయర్‌ని కలిసి తమ సమస్యలను వివరించారు. పార్క్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలని, మరింత అభివృద్ధి జరగాలని కోరారు. నెహ్రూ పార్క్ అభివృద్ధికి శాంక్షన్ అయినా రూ.75 లక్షల నిధులతో వెంటనే టెండర్ ప్రక్రియ చేపట్టి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కులో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ధనలక్ష్మి, డిఈఈ దిల్షాద్, ఎఈ శ్రీకాంత్ కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి, పులి సునీల్ కుమార్, జయచంద్ర రెడ్డి, గుంటి నాగేంద్ర, మునిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

